తహసీల్దార్ కార్యాలయానికి కుర్చీలు అందజేత

కులకచర్ల, జూలై 15 : మండల పరిధిలోని సాల్వీడ్ గ్రామానికి చెందిన దళిత యువజన సంఘం ఆధ్వర్యంలో కులకచర్ల తహసీల్దార్ కార్యాలయానికి 16 కుర్చీలు అందజేశారు. సాల్వీడ్ గ్రామంలో కొందరు రైతులకు 40 సంవత్సరాలుగా పరిష్కారం కాని భూమి సమస్య తహసీల్దార్ మురళీధర్, డిప్యూటీ తహసీల్దార్ రమేశ్‌కుమార్, ఆర్ఐ చొరవతో పరిష్కరించడంతో సంతోషం వ్యక్తం చేస్తూ కుర్చీలు అందజేసినట్లు దళిత యువజన సంఘం సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షుడు భీంరెడ్డి, కులకచర్ల మాజీ ఎంపీటీసీ ఆనందం, కాంగ్రెస్ పార్టీ నాయకులు అంజిలయ్యగౌడ్, ల్యాగల నర్సింహులు, హన్మంతు, శ్రీను, అంజిలయ్య, ల్యాగల అంజిలయ్య, తహసీల్దార్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

వనమహోత్సవంలో అందరూ భాగస్వాములు కావాలి



పీరంపల్లిలో మొక్కలు నాటుతున్న ఎంపీడీవో రామకృష్ణ, సిబ్బంది

కులకచర్ల, జూలై 15 : వనమహోత్సవంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కులకచర్ల ఎంపీడీవో రామకృష్ణ తెలిపారు. సోమవారం మండల పరిధిలోని పీరంపల్లి గ్రామం గేటు దగ్గర మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం వనమహోత్సవ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రతి ఇంటికీ ఐదు మొక్కలు నాటడంతో పాటు నాటిన మొక్కలను సంరక్షించేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. రోడ్ల పక్కన ఎవెన్యూ ప్లాంటేషన్ చేయాలని, ప్రతి గ్రామంలో, మండల కేంద్రాల్లో ఈ పనులు నిర్వహించాలని సూచించారు. వర్షాలు పడుతున్నందున మొక్కలు నాటేకార్యక్రమాన్ని జోరుగా నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో కరీమ్, పంచాయతీ కార్యదర్శి సంజీవ్‌కుమార్, టీఏ నరేశ్, ఫీల్డ్‌అసిస్టెంట్ వెంకటయ్య, ఉపాధిహామీ కూలీలు పాల్గొన్నారు.

కందనెల్లి తండా ప్రాథమిక పాఠశాల ఆకస్మిక తనిఖీ

విద్యార్థులతో మాట్లాడుతున్న మండల ఇన్‌చార్జి ఎంఈవో వెంకటయ్య గౌడ్

పెద్దేముల్, జూలై 15 : మండల పరిధిలోని కందనెల్లి తండా ప్రాథమిక పాఠశాలలో ఫుడ్ పాయిజన్ అయి 18 మంది విద్యార్థులు అస్వస్థతకు గురైన నేపథ్యంలో సోమవారం పాఠశాలను పెద్దేముల్ మండల ఇన్‌చార్జి ఎంఈవో వెంకటయ్య ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రార్థన సమయంలో విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకొన్నారు. అనంతరం మధ్యాహ్న భోజనం ఏజెన్సీవారీతో మాట్లాడి విద్యార్థులకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలని ఆదేశించారు. అదే విధంగా పాఠశాలలో ఇదివరకు కొనసాగిన అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ మరమ్మత్తుల పనుల గురించి హెచ్ఎం సౌజన్యను అడిగి తెలుసుకొన్నారు.

ఉపాధ్యాయులకు సన్మానం..

బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులను సన్మానిస్తున్న గ్రామ పెద్దలు

పరిగి, జూలై 15: ఉపాధ్యాయులు ఉత్తమ విద్యార్థులను తయారు చేయాలని పరిగి మండలం నస్కల్ గ్రామ మాజీ సర్పంచ్ మేడిద పద్మమ్మ, రైతుబంధు సమితీ మండల మాజీ అధ్యక్షుడు మేడిద రాజేందర్, మాజీ ఎంపీటీసీ సంపూర్ణ పేర్కొన్నారు. నస్కల్‌లోని ప్రాథమిక పాఠశాలలో పనిచేసి బదిలీపై వెళ్లిన ప్రధానోపాధ్యాయులు పాండు, ఉపాధ్యాయులు హరిచంద్ర, విజయభాస్కర్‌రెడ్డిలను, నూతనంగా నియమితులైన ప్రధానోపాధ్యాయురాలు స్వర్ణకుమారి, ఉపాధ్యాయురాళ్లు మంగ, వసంతలను గ్రామ పెద్దలు సోమవారం సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు బాలయ్య, కాంప్లెక్స్ సెక్రెటరీ రామాంజనేయులు, మాజీ సర్పంచ్ శ్రీనివాస్, ఏఏపీసీ చైర్మన్ పద్మమ్మ, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు అంజయ్య, గ్రామ పెద్దలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

కులకచర్ల, జూలై 15 : చౌడాపూర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుంచి బదిలీ అయిన ఉపాధ్యాయులకు విద్యార్థులు, గ్రామస్తులు సన్మానం చేశారు. ఈ సందర్భంగా వారు పాఠశాలకు చేసిన సేవలను కొనియాడారు. ఉత్తమ విద్యను అందించిన ఉపాధ్యాయుల సేవలు విద్యార్థులు మరువరన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు తిమ్యానాయక్, భాస్కర్, ప్రవీణ్, శివప్రసాద్, శ్రీలక్ష్మి, ప్రధానోపాధ్యాయురాలు భాగ్యవతి, సీఆర్పీలు రఘు, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

శివాలయానికి రూ.11వేలు విరాళం

ఆలయ కమిటీ సభ్యులకు నగదు అందజేస్తున్న జానకీరాం

కులకచర్ల, జూలై 15 : మండల కేంద్రంలోని శివాలయానికి కులకచర్ల గ్రామ మాజీ సర్పంచ్ జానకీరాం చౌహాన్ రూ.11వేల విరాళం ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. దేవాలయ నిర్మాణానికి తనవంతు సహకారం అందిస్తానని తెలిపారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ దేవాలయ అభివృద్ధికి సహాయం అందిస్తున్న మాజీ సర్పంచ్ జానకీరాంను అభినందించారు

వికారాబాద్ స్పీకర్ ఇంటి ముందు నిరసన చేస్తున్న అంగన్‌వాడీ టీచర్లు

పరిగి: ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి ఇంటి ఎదుట ...

కొడంగల్: కడా కార్యాలయం ఎదుట ..

కదం తొక్కిన అంగన్‌వాడీలు

- స్పీకర్, పరిగి ఎమ్మెల్యేల ఇండ్ల ముట్టడి
- కొడంగల్‌లో కడా కార్యాలయం ఎదుట..
- ఉద్యోగ భద్రత, కనీసం వేతనం రూ. 26 వేలు, పింఛన్, గ్రాట్యుటీ అమలు చేయాలి

పరిగి, జూలై 15 : తమ డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ పిలుపు మేరకు అంగన్‌వాడీలు సోమవారం పరిగిలోని ఎమ్మెల్యే టి.రామ్మోహన్‌రెడ్డి ఇంటిని ముట్టడించి ధర్నా చేశారు. ఆందోళన చేస్తున్న అంగన్‌వాడీలను పోలీసులు అరెస్టు చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు కె.నర్సమ్మ, సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి పి.రామకృష్ణ మాట్లాడుతూ అంగన్‌వాడీలకు తక్షణమే రిటైర్మెంట్ బెనిఫిట్‌గా రూ.2లక్షలు, హెల్పర్లకు రూ.లక్ష చొప్పున అందివ్వాలన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వం అంగన్‌వాడీలపై కక్షపూరితంగా వ్యవహరిస్తున్నదన్నారు. జీవో నంబర్ 10 తీసుకువచ్చి 60 సంవత్సరాలు దాటిన వారందరినీ అతితక్కువ డబ్బులు ఇచ్చి నిర్దాక్షిణ్యంగా జూలై 30 నుంచి ఇంటికి పంపాలని నిర్ణయించడం దుర్మార్గమన్నారు. అంగన్‌వాడీలకు గ్రాట్యుటీ, వేతనంలో సగం పింఛన్ ఇవ్వాలని, కనీస వేతనం రూ.26వేలకు పెంచాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి తమ డిమాండ్లు నెరవేర్చాలని, లేకపోతే ఆందోళనలు మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో జిల్లా నాయకుడు నరేశ్, నాయకురాళ్లు మంజుల, స్వరూప, నిర్మల, పార్వతమ్మ, పుల్లమ్మ, సంతోష, నిర్మల, మల్లమ్మ, శ్వేత, కమల, దేవి పాల్గొన్నారు.

కొడంగల్: స్థానిక 'కడా' కార్యాలయం ఎదుట అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు ధర్నా చేపట్టారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు బుస్స చంద్రయ్య మాట్లాడుతూ అంగన్‌వాడీల సేవలను ప్రభుత్వం గుర్తించి ఉద్యోగ భద్రత కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. చాలీచాలని వేతనాలు, ఉద్యోగ భద్రత పొందలేక అంగన్‌వాడీ సిబ్బంది తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. చాలా రోజులుగా అంగన్‌వాడీలు నిరసనలు, నిరాహార దీక్షలు చేపట్టినప్పటికీ చెవిటోడి ముందు శంఖం ఊదిన చందంగా ప్రభుత్వ తీరు ఉన్నదన్నారు. ఇప్పటికైనా స్పందించి అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

వికారాబాద్: కేవీపీఎస్ ఆధ్వర్యంలో అంగన్‌వాడీలు శాసనసభ స్పీకర్, వికారాబాద్ ఎమ్మెల్యే గడ్డం ప్రసాద్ కుమార్ ఇంటిని ముట్టడించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి ఎం.భారతి మాట్లాడుతూ 45 ఏండ్లుగా పనిచేస్తున్న అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ కింద రూ.10 లక్షలు ఇవ్వాలన్నారు. అందరినీ ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ ఇచ్చిన హామీలన్నీ రేవంత్‌రెడ్డి తక్షణమే నెరవేర్చాలన్నారు. అంగన్‌వాడీలకు సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు మహిపాల్ మద్దతు తెలిపారు. కార్యక్రమంలో మహిళా నాయకులు మనోహర, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణికి ఆరు దరఖాస్తులు

మర్పల్లి: మండల కేంద్రంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో ఐదు దరఖాస్తులు వచ్చినట్లు ఎంపీడీవో రాజమల్లయ్య తెలిపారు. వాటిల్లో నాలుగు రెవెన్యూకు సంబంధించినవి కాగా ఒక్కటి మండల కేంద్రానికి చెందిన రజనీకాంత్ మండలంలో కుక్కలు గుంపులు గుంపులుగా తిరుగుతున్నాయని వాటి వల్ల చిన్నారులు, లేగదూడలకు గాయాలైతున్నాయని వాటిని అరికట్టాలని దరఖాస్తు చేసుకున్నారన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ గణేశ్, అధికారులు పాల్గొన్నారు.

బంట్వారం: మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణికి ఒక దరఖాస్తు వచ్చినట్లు తహసీల్దార్ ప్రవీణ్‌కుమార్ తెలిపారు. మండల కేంద్రానికి చెందిన ఓ విద్యుత్ వినియోగదారుడు తనకు జీరో బిల్ రావడం లేదని, దాన్ని వెంటనే సరి చేసి జీరో బిల్లు వచ్చేలా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏపీవో సుధాకర్, ఏపీఎం దేవయ్య, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు. కాగా కోట్‌పల్లి మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా వాణికి ఎలాంటి దరఖాస్తులు రాలేదని ఇన్‌చార్జి ఎంపీడీవో డానియల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక తహసీల్దార్ ఆశాజ్యోతి, వివిధ శాఖాధికారులు పాల్గొన్నారు.



మర్పల్లి : ప్రజావాణిలో దరఖాస్తును స్వీకరిస్తున్న అధికారులు

షాదీఖానా భవనాన్ని నిర్మించండి

రోడ్డుపై బైఠాయించిన ఎంఐఎం నాయకులు

కొడంగల్, జూలై 15: షాదీఖానా భవన నిర్మాణాన్ని చేపట్టాలని ఎంఐఎం నియోజకవర్గ అధ్యక్షుడు ఎస్బీ గుల్షన్ ఆధ్వర్యంలో సోమవారం తాండూరు రోడ్డుపై ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలోని షాదీఖానా భవనం పూర్తిగా శిథిలావస్థకు చేరుకుందని, ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆరోపించారు. రోడ్డుపై రాకపోకలకు ఇబ్బందులు ఏర్పడగా పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని ఆందోళనసువిరమింపజేశారు. అనంతరం కడాకార్యాలయంలో వినతిపత్రాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో సర్తజ్ హుస్సేన్, రోమాన్, ముర్తుజా, ముస్తఫా, అజర్, ఆబిద్, అహ్మద్, షన్వాజ్, అమీర్, రవూఫ్, హస్మత్, అజర్, ఏజాజ్, ముబీన్, రహీం పాల్గొన్నారు.

అంత్యక్రియలకు ఆర్థిక సాయం..

కులకచర్ల, జూలై 15 : కులకచర్ల మండలం సాల్వీడ్ గ్రామానికి చెందిన బోడ నర్సమ్మ అనారోగ్యంతో మృతి చెందడంతో పీఏసీఎస్ ఆధ్వర్యంలో రూ.తొమ్మిదివేలు ఆర్థిక సాయం అందించారు. నర్సమ్మకు పీఏసీఎస్ సభ్యత్వం ఉన్నందున ఈ సాయం అందిస్తున్నట్లు కులకచర్ల పీఏసీఎస్ చైర్మన్ కనకం మొగులయ్య, పీఏసీఎస్ డైరెక్టర్ కొండయ్య గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సాల్వీడ్ గ్రామ మాజీ సర్పంచ్ రాములు, గ్రామ పెద్దలు చిన్నరాములు, శ్రీనివాస్‌గౌడ్, బోడ రాములు, నర్సింహులు, కృష్ణయ్య, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఓటరు జాబితాలో ఇతర గ్రామస్తుల పేర్లు..

తొలగించాలని వినతి

బంట్వారం (కోట్‌పల్లి), జూలై15 : మండల పరిధిలోని రాంపూర్ గ్రామంలో ఇతర గ్రామాలకు చెందిన పలువురి పేర్లు ఓటరు జాబితా లో ఉన్నాయని వాటిని తొలగించాలని పలువురు గ్రామస్తులు తహసీల్దార్ ఆశాజ్యోతికి సోమవారం వినతి పత్రం అందించారు. స్పందించిన తహసీల్దార్ విచారణ చేసి, చర్యలు తీసుకుంటామన్నారు.

ఉచిత వైద్యశిబిరం విజయవంతం

ధారూరు,జూలై 15: మండల పరిధిలోని మున్నూరు సోమారం గ్రామంలో సోమవారంఉచిత వైద్యశిబిరాన్ని నిర్వహించారు. సుమారు 190 మందికి బీపీ, షుగర్, కాళ్లనొప్పులు, పరీక్షలు చేసి ఉచితంగా మందులు ఇచ్చినట్లు వికారాబాద్ మా శారద ఆసుపత్రి డాక్టర్ రాజశేఖర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శ్రీనివాస్, గ్రామ నాయకులు రాములు, రవీందర్, రాంరెడ్డి, రాంచంద్రయ్య, శ్రీకాంత్ ఉన్నారు.

మోమిన్‌కలాన్ జిల్లా పరిషత్ ఉపాధ్యాయుడిని సన్మానిస్తున్న దృశ్యం

కాచారం గ్రామంలో ఉపాధ్యాయురాలిని సన్మానిస్తున్న గ్రామస్తులు

ఉపాధ్యాయుల సేవలు మరువలేనివి

ధారూరు,జూలై 15; ఉపాధ్యాయ వృత్తిని ఎంతో అంకితభావంతో ఆదరిస్తూ విద్యార్థులను మంచి క్రమ శిక్షణతో, నాణ్యమైన విద్యను అందించారని పీఆర్‌టీయూ ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షుడు కడియాల చంద్రశేఖర్ అన్నారు. సోమవారం ధారూరు మండల పరిధిలోని కాచారం ప్రాథమిక పాఠశాలలో పనిచేసి బదీలిపై వెళుతున్న ఉపాధ్యాయురాలు అనురాధను గ్రామస్తులు ఘనంగా సన్మానించారు.

మండల పరిధిలోని మోమిన్‌కలాన్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పనిచేసి ప్రమోషన్‌పై వెళుతున్న ఉపాధ్యాయుడు ముక్తార్‌ను గ్రామస్తులు, ఉపా ధ్యాయులు ఘనంగా సన్మానం చేశారు.

ఈ సందర్భంగా పీఆర్‌టీయూ ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షుడు కడియాల చంద్రశేఖర్ మాట్లాడుతూ ఉపాధ్యాయులకు బదిలీ అనేది ప్రేరణ లాంటిదన్నారు.బదిలీపై వెళ్లిన పాఠశాలలో కూడా విద్యార్థులను మంచి పౌరులుగా తీర్చి దిద్దాలని, మంచి పేరు తెచ్చుకోవాలన్నారు.

గ్రామ ప్రజలు పలువురు మాట్లాడుతూ విద్యార్థులకు మంచి విద్యను అందించిన ఉపాధ్యాయుల సేవలు మరవలేనివని అన్నారు.

ఈ కార్యక్రమంలో మోమిన్‌కలాన్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బసిరెడ్డి, ఉపాధ్యాయులు కుమార్, అంజయ్య, గౌరినాయుడు,శ్రీనివాస్,శివప్రసాద్, మల్లికార్జున్, రవీందర్‌రెడ్డి, సమీనా బేగం,పాఠశాల చైర్మన్లు, గ్రామ ప్రజలు, విద్యార్థులు, తల్లిదండ్రులు విద్యార్థులు, పూర్వ విద్యార్థులు ఉన్నారు.

బహిరంగ ప్రకటన

తేది: 15-07-2024

శ్రీ, వాసవీ డెవలపర్స్ రిజిష్టర్డ్ ఫర్మ్ నెం.1244/2018 మేనేజింగ్ పార్ట్‌నర్ శ్రీ తోట రాంబాబు తండ్రి: చంద్రయ్య, వృత్తి: వ్యాపారం, నివాసము: ఇంటి నెం.11-15-71, రోడ్ నెం.2, డాక్టర్స్ కాలనీ, కొత్తపేట, సరూర్‌నగర్ మండలము, రంగారెడ్డి జిల్లా, తెలంగాణా రాష్ట్రం గారి సూచనల మేరకు... నా క్లైయింట్ శ్రీ తోట రాంబాబు గారు తేది. 10-07-2024 రోజున శ్రీమతి ఆగీరు పవిత్ర భర్త: ఇ.కె. సునీల్ కుమార్, వృత్తి: గృహిణి, ఇంటి నెం.3-9-77, గాంధీ నగర్, మహబూబ్‌నగర్, మహబూబ్ నగర్ జిల్లా, తెలంగాణా రాష్ట్రం వారి యొక్క స్వంత వ్యవసాయ భూమి సర్వే నెం.334/అ, కుర్మిద్ద గ్రామము, యాచారం మండలం, రంగారెడ్డి జిల్లాలో (దిగువ షెడ్యూల్ లో చూపబడిన ఆస్తిని) ఎకరములు 3-02 కొనుటకు నిశ్చయించుకొని, అట్టి భూమికి ధర నిర్ణయించుకొని నా క్లైయింటు బయానాగా ది.10-07-2024 రోజున కొంత డబ్బు చెల్లించి యున్నాడు. సదరు భూమి విక్రయముపై ఎవరికైనా ఎలాంటి అభ్యంతరాలు ఉన్నను, ఆక్షేపణలు ఉన్నను ఈ ప్రకటన చెలువడిన ఒక వారము రోజులలోపు తగు ఆధారములతో దిగువ తెల్పిన అడ్రస్సునందు సంప్రదించగలరు. లేని ఎడల ఇట్టి విక్రయము అమలు జరుపగలను.

షెడ్యూల్ ఆస్తి: వ్యవసాయభూమి సర్వే నెం.334/అ, కుర్మిద్ద గ్రామము, యాచారం మండలం, రంగారెడ్డి జిల్లా, తెలంగాణా రాష్ట్రంలో గల ఎకరములు 3-02 (మూడు ఎకరముల రెండు గుంటలు మాత్రమే). **హద్దులు:** తూర్పు: ఇతరుల వ్యవసాయ భూమి, పడమర: ఇతరుల వ్యవసాయ భూమి, ఉత్తరం: సర్వే నెం.334 భాగం, దక్షిణం:సర్వే నెం. 334 భాగం.

సం/- సిహెచ్. పాండు రంగ, అడ్వకేట్
ఫ్లాట్ నం.202, శ్రీ ఎరెక్లేవ్, సిరినగర్ కాలనీ
ఎల్.బి.నగర్, హైదరాబాద్-500074
సెల్: 9866724915
ఇ-మెయిల్: paanduranga.ch@gmail.com

కంప్యూటర్ పరిజ్ఞానం కలిగి ఉండాలి..

కొడంగల్, జూలై 15: ప్రతి ఒక్కరూ కంప్యూటర్ శిక్షణ పొందాలని నాయకులు నందారం ప్రశాంత్, ఎండీ యూసుఫ్‌లు తెలిపారు. సోమవారం స్థానిక అనూస్ కంప్యూటర్ శిక్షణ కేంద్రంలో బీఆర్ అంబేద్కర్ మిషన్ ఆధ్వర్యంలో వేసవి కాలంలో ఉచితంగా శిక్షణ పొందిన విద్యార్థులకు సర్టిఫికెట్‌లను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి రంగంలోనూ కంప్యూటర్ ప్రాముఖ్యత సంతరించుకొని ఉందని, కంప్యూటర్ విద్యపై అవగాహన కలిగి ఉంటే ఉపాధి అవకాశాలను అందుకొని జీవితంలో స్థిరపడవచ్చని తెలిపారు. నైపుణ్యతా దినోత్సవాన్ని పురస్కరించుకొని వేసవి శిక్షణ పొందిన 130మంది విద్యార్థులకు సర్టిఫికెట్‌లను అందజేస్తున్నట్లు అనూస్ కంప్యూటర్ శిక్షణ కేంద్రం డైరెక్టర్ పద్మనాభరెడ్డి తెలిపారు.

నత్తనడకన హైవే పనులు

కొడంగల్, జూలై 15: మహబూబ్‌నగర్- చించోలీ జాతీయ రహదారి 167 పనులు నత్తనడకన సాగుతుండడంతో ప్రయాణికులు తీవ్ర ఇక్కట్లను ఎదుర్కొంటున్నారు. నియోజకవర్గ పరిధిలో దుద్యాల గ్రామం నుంచి అప్పాయిపల్లి గ్రామ శివారు వరకు జాతీయ రహదారి పనులు కొనసాగుతున్నాయి. కాగా పనులు ఆశించినంత స్థాయిలో సాగడం లేదని, తద్వారా తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తున్నదని ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రోడ్డు మధ్యలోని కల్వర్టుల నిర్మాణ పనులు అక్కడక్కడా జరుగుతున్నాయని, పెద్ద ఎత్తున గుంతలుగా తలపిస్తూ.. ప్రమాదకరంగా ఉన్నట్లు పేర్కొంటున్నారు. ద్విచక్ర వాహనంపై వెళ్లాలంటే జంకాల్సిన పరిస్థితి ఉందని, ఉదయం వేళల్లోనే కిందపడి గాయాల పాలైతున్నట్లు వాపోతున్నారు.

కల్వర్టు వద్ద కొనసాగుతున్న పనులు

ద్విచక్ర వాహనంపై నుంచి కింద పడ్డ వృద్ధురాలు.

ఉదయం పూటనే ఇటువంటి పరిస్థితిఉంటే రాత్రుల్లో ప్రయాణాలు భయపడాల్సిన పరిస్థితే. సోమవారం ద్విచక్ర వాహనంపై వెనుకగా కూర్చొని వెళుతున్న వృద్ధురాలు గుంతల కారణంగా రోడ్డుపై కింద పడింది. దాంతో ఆమె తలకు, చేతికి గాయాలు తగిలాయి. పెద్ద ప్రమాదం జరగకపోవడం వల్ల బాధితురాలి కుటుంబ సభ్యులు ఊపిరి పీల్చుకున్నారు. తరచూ ఇటువంటి సంఘటనలు జరుగుతూనే ఉన్నాయని, అయినప్పటికీ అధికారులు ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదని వాపోయారు. వేసవి కాలంలోనే పనులు త్వరగా పూర్తి చేస్తే ప్రస్తుత వర్షాకాలం ఇంత ఇబ్బందులు ఉండేవి కావంటున్నారు. ప్రస్తుతం వర్షాకాలం కావడంతో పనులు మరింత నిదానంగా కొనసాగుతున్నట్లు తెలిపారు.

IN THE COURT OF THE HON'BLE JUNIOR CIVIL JUDGE: CHEVELLA : R.R.DISTRICT AT: CHEVELLA
I.A.NO. 23 OF 2015
IN
O.S.NO. 90 OF 2007

Between:
E. Kalavathi ...Petitioner/Plaintiff
AND
Talla Ramachandraiah Goud and others ...Respondents/Defendants

To
1. Talla Ramachandraiah Goud, S/o. Jhangaiah Goud, Aged 82 years, Occ: Agriculture, R/o. Tallapally Village, Shabad Mandal, Ranga Reddy District.
2. Mukunda Ramalingamma, W/o. Late Ramachandraiah Goud, Aged about 80 years, Occ: Housewife, R/o. Krishnanagar, Farooqnagar Mandal, Mahaboobnagar District.
3. Talla Narayana Goud, S/o. Jhangaiah Goud, Aged about 78 years, Occ: Retired Govt. Servant.
4. Talla Sadanandam Goud, S/o. Jhangaiah Goud, Aged 76 years, Occ: Agriculture.
5. Talla Anjaiah Goud, S/o. Jhangaiah Goud, Aged 73 years, Occ: Agriculture.
6. Talla Rama Devi, D/o. Anjaiah Goud, Aged 35 years, Occ: Household.

Defendant Nos. 3 to 6 are R/o. Tallapalli Village, Shabad Mandal, R.R. District.
7. Mothe Madhava Reddy, S/o. Madhusudhan Reddy, Aged about 53 years, Occ: Agriculture, R/o. R/A-403, Poornima Appartments, Abids, Hyderabad.
8. G. Venkat Reddy, S/o. Balwanth Reddy, Aged 50 years, Occ: Business.
9. G. Rajitha, W/o. G. Venkat Reddy, Aged 44 years, Occ: Household.

Defendant Nos. 8 and 9 are R/o. H.No. 4-8, Ekkareddyguda Village, Chevella Mandal, R.R. District.
10. A. Suresh Goud, S/o. Balaiah Goud, Aged 52 years, Occ: Business, R/o. 13-1-381, Rajdharkhanpet, Mangalhat, Hyderabad.
11. M. Laxmi Narayana Reddy, S/o. Narsimha Reddy, Aged 45 years, Occ: Business, R/o. H.No. 2-67, Kandawada Village, Chevella Mandal, R.R. District.
12. Basi Reddy Anusuja, W/o. Pratap Reddy, Aged Major, Occ: Household, R/o. Madanapally Village, Vikarabad Mandal, R.R. District.
13. V. Anjaneyulu, S/o. V. Gopaiah, Aged 39 years, Occ: Business, R/o. 4-9, Narayandasguda Village, Chevella Mandal, R.R. District.
14. K. Pandu, S/o. Ramulu, Aged 38 years, Occ: Business, R/o. 4-8, Narayandasguda Village, Chevella Mandal, R.R. District.
15. Barla Mallaiah, S/o. Jangaiah, Aged 56 years, Occ: Business, R/o. Alavada Village, Chevella Mandal, R.R. District.

Take notice that my client E. Kalavathi, W/o. Late Narayana Goud filed the above I.A.No. 23/2015, for restoration of the suit in OS No. 90/2007, on the file of the Hon'ble Junior Civil Judge at Chevella, Ranga Reddy District. You are the Respondents / Defendants in the above case. Further take notice that the above case in IA No. 23/2015 in OS No. 90/2007 is posted for your appearance on 06-08-2024 at 10.30 a.m. before the Hon'ble Junior Civil Judge at Chevella on which date and time you are required to appear before the above said Court either in person or through your advocate.
Hence, this notice.

//BY ORDER OF THE COURT//
Sd/- B. BAL REDDY, Advocate
Flat No. 302, Devi Mid Town, Sun City,
Bandlaguda Jagir Muncipal Corporation, Gandipet Mandal,
R.R. District-500 091.
Date: 15-07-2024, Place: Chevella.